క్లుప్తంగా

120 మందికి భూహక్కు పత్రాల పంపిణీ



భూహక్కు పత్రాలు, పింఛన్లు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మెళియాపుట్టి: మండలంలోని వెంకటాపురం సచివాలయం పరిధిలోగల కొత్తూరు గ్రామంలో 120 గిరిజన కుటుంబాలకు శాశ్వత భూహక్కు పత్రాలను, 14 కొత్త పింఛన్లను జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య శనివారం పంపిణీ చేశారు. భూహక్కు పత్రాల ద్వారా గిరిజనులకు ఈ ప్రభుత్వం ఆదుకుందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తహసీల్దార్ సరోజిని, సర్పంచ్ వసంతకుమారి, కార్యదర్శి ధనలక్ష్మి, వీఆర్వో సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు జయమునిరావు, టి.ప్రసాదరావు, కె.శశిభూషణ రావు, బి.తేజారావు, రామచంద్రమజ్జి, కూర్మారావు, పాపారావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఔదార్యం



డ్రైవర్ భార్యకు రూ.లక్ష అందజేస్తున్న సర్పంచ్, తదితరులు

నరసన్నపేట: నరసన్నపేటకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ వాన అప్పారావు ఇటీవల మృతి చెందారు. మృతుని భార్య శాంతికుమారికి పంచాయతీ తరఫున రూ.లక్ష శనివారం సాయంత్రం సర్పంచ్ బూరెల్ల శంకర్, వార్డు సభ్యులు గుప్త, బీఎల్ శర్మ, సీర లక్ష్మీనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు అప్పలనాయుడు అందజేశారు. పంచాయతీ వార్డు సభ్యులు, సిబ్బంది ఈ మొత్తం సమకూర్చారని సర్పంచ్ శంకర్ తెలిపారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



సురేష్, గణపతి స్వామిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: మండలంలోని గులివిందలపేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న చింతాడ సురేష్ (జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు)ను ఎమ్మెల్యే రెడ్డి శాంతి శనివారం సత్కరించారు. అదే గ్రామానికి చెందిన ప్రొఫెసర్ చింతాడ గణపతి స్వామికి ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ రావడంతో ఆయనను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమ్మవారికి పుష్పయాగం



పుష్పాలంకరణలో మహాలక్ష్మి అమ్మవారు

నరసన్నపేట: స్థానిక వేంకటేశ్వరాలయ ప్రాంగణంలో ఉన్న మహాలక్ష్మి అమ్మవారికి శుక్రవారం రాత్రి పుష్పయాగాన్ని నిర్వహించారు. 51 కేజీల పుష్పాలను వినియోగించారు. ఆలయ అర్చకులు సాయికృష్ణ పూజలు చేశారు. హరే శ్రీనివాస భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

పరామర్శ..



భాగ్యవతిని పరామర్శిస్తున్న పిరియా విజయ

కొత్తూరు: జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి భర్త త్రినాథరావు ఇటీవల అనారోగ్యం మృతి చెందారు. మండలంలోని కుంటిభద్ర కాలనీలో నివాసం ఉంటున్న జెడ్పీటీసీ కుటుంబాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ శనివారం పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎల్.ఎన్.పేట: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేయటం జరుగుతుందని ఎల్.ఎన్.పేట మాజీ ఎంపీపీ శిమ్మ సాంబశివ రావు అన్నారు. మండలంలోని గొట్టిపల్లి గ్రామ సచివాలయం వద్ద శనివారం కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. సర్పంచ్ వాన తవిటయ్య, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు



ఆమదాలవలస రూరల్: గాజులకొల్లివలసలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం
- శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఆమదాలవలస రూరల్: పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చారని శ్రీకారం చుట్టారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని గాజులకొల్లివలస గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులకు కరపత్రాలను పంపిణీ చేశారు. సాంకేతికపరమైన కారణాలతో అర్హులైన లబ్ధిదారులు సంక్షేమానికి దూరం కాకుండా చూడాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని చెప్పారు. మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ మొండేటి సుజాత, పార్టీ నాయకులు కూర్మారావు, బొడ్డేపల్లి శేఖర్, పేడాడ శ్యామ్, కానిరెడ్డి రమణ, గురుగుబెల్లి నీలారావు, గురుగుబెల్లి చలపతిరావు, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఏఓ మెట్ట మోహనరావు, ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చంద్రమౌళి, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కొత్తూరు: బమ్మిడిలో సంక్షేమ పథకాల కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు..

కొత్తూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. బమ్మిడి, మహర్తాపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలతోపాటు పలు రకాల సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. గత టీడీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలకు మాత్రమే జన్మభూమి కమిటీల ద్వారా పథకాలు అందజేశారన్నారు. నేడు జగనన్న ప్రభుత్వంలో లంచాలకు తోవలేకుండా పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. బమ్మిడి సర్పంచ్ వంబరవిల్లి అరుణకుమారి, సూర్యనారాయణ, మహర్తాపురం సర్పంచ్ నాస బాలకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, పార్టీ నాయకులు గండివలస ఆనందరావు, పంకజదాస్, కుంచాల రత్నాలు, వనము లక్ష్మీనారాయణ, వై.ధర్మారావు, వైకుంఠరావు, వి.శ్రీనివాసరావు, రాఘవ, ఎం.పూర్ణ రాజులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం



జగనన్న ఆరోగ్య సురక్ష కోసం వివరిస్తున్న వైద్యులు

ఆమదాలవలస రూరల్: అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని, గ్రామాల్లో సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎంపీపీ తమ్మినేని శారద అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఖరీఫ్ సంబంధించి రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులను రైతులకు పంపిణీ చేయడం జరిగిందని ఏఓ మోహనరావు తెలిపారు. కొత్తవలసలో ఇంటింటికీ కుళాయి పనులను వేగవంతం చేయాలని తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణీశ్రీ తెలిపారు. ముద్దాడపేట ప్రభుత్వ పాఠశాలను నాడు–నేడు పథకానికి ఎంపిక చేయాలన్నారు. నారాయణపురం ఆయకట్టుకు సాగునీటి కాలువల ద్వారా సకాలంలో సాగునీటిని విడుదల చేయాలని పలువురు సభ్యులు తెలియజేశారు. ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ మానుకొండ ధనలక్ష్మి, ఎంపీటీసీలు కూటికుప్పల ఉషారాణి, తాండ్ర లక్ష్మి, కొల్లి యమున, పలువురు సర్పంచ్‌లు, జేఈ చంద్రమౌళి, వైద్యాధికారిణి ఎం.స్రవంతి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు పవన్ సమాధానం చెప్పాలి



మాట్లాడుతున్న చింతాడ రవికుమార్

ఆమదాలవలస: టీడీపీతో పొత్తుపెట్టుకుని రానున్న ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తానని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వెల్లడించారని, దీనిపై రాష్ట్ర ప్రజలు సంధిస్తున్న పలు ప్రశ్నలకు పవన్ సమాధానం చెప్పాలని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ డిమాండ్ చేశారు. ఆమదాలవలసలో జగనన్న ప్రజాసేవా కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. జనసేన పార్టీని బాలకృష్ణ, మీ తల్లిని లోకేష్ అవమానించడాన్ని మర్చిపోయారా అని ప్రశ్నించారు. 2014లో పోటీచేయకుండా టీడీపీకి ఓట్లు వేయించడం, 2019లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోవాలని చంద్రబాబు నుంచి విడిపోవడంపై సమాధానం చెప్పాలన్నారు. ముద్రగడ పద్మనాభం, అతని కుటుంబ సభ్యులను అత్యంత దారుణంగా అవమానించిన చంద్రబాబును ఎందుకు ప్రశ్నించలేదన్నారు. 2014–19 మధ్యలో జరిగిన అమరావతి భూ కుంభకోణాలు, ఓటుకు నోటు, ఇసుక దోపిడీ, స్కిల్‌డెవలప్‌మెంట్ తదితర స్కామ్‌ల గురించి ఎందుకు ప్రశ్నించలేదన్నారు.

ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు

- స్పీకర్ తమ్మినేని సీతారాం



మామిడివలసలో కుళాయిల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ: నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలో రూ.రెండు కోట్ల 29 లక్షల నిధులతో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. చిన్నలంకాంలో రూ.72 లక్షలు, పెద్దలంకాంలో రూ.51 లక్షలు, మామిడివలసలో రూ.66 లక్షలు, కాఖండ్యాంలో రూ.40 లక్షలతో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ మంచినీటి కుళాయిల పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్‌ను కాఖండ్యాం గ్రామానికి పక్కా రహదారి నిర్మాణం చేపట్టాలని పలువురు మహిళలు కోరారు. సంబంధిత అధికారితో మాట్లాడారు. సమస్య పరిష్కరిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పీఏసీఎస్ చైర్మన్ బగాది నారాయణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకటరావు, సర్పంచ్‌లు చీర ప్రభావతి, కాగితాపల్లి గోవిందరావు, గుమ్మడి రాంబాబు, తహసీల్దార్ ఎస్.రమణారావు పాల్గొన్నారు.

పలువురి అధికారుల తీరుపై ధ్వజం



వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను వివరిస్తున్న ఏఓ శ్రీనివాసరావు

కొత్తూరు: స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ సవర సావిత్రి అధ్యక్షతన ఎంపీడీఓ ఎం.పావని నిర్వహించారు. వ్యవసాయం, ట్రాన్స్‌కో, విద్యాతోపాటు పలు శాఖల అధికారుల తీరుపై సభ్యులు ధ్వజమెత్తారు. వెలుగు శాఖలో అక్రమాలు జరిగినట్లు ఏపీఎం టి.త్రినాథమ్మ వివరించారు. అవకతకలపై విచారణ చేయాలని వైస్ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు కోరడంతో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. పలు గ్రామాల్లో నాణ్యత లేని ఎరువులు, పురుగు మందులు విక్రయాలు, అక్రమ నిల్వలు చేసి, అధిక రేట్లుకు విక్రయిస్తున్నా.. వ్యవసాయ అధికారులు పట్టించుకోవడం లేదని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి పనులు, ఆడుదాం–ఆంధ్రా, జగనన్న ఆరోగ్య సురక్ష తదితర అంశాలపై చర్చించారు. వైస్ఎంపీపీ– మెండ సుశీల, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్ కుమార్, తాహశీల్దార్ చక్రవర్తి, ఈఓపీఆర్డీ కృష్ణారావు, కో ఆప్షన్ సభ్యుడు భాస్కరరావు పాత్రోతో పాటు పలువురు అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించలేదు..

ఎంపీడీఓ ప్రొటోకాల్ పాటించాలేదంటూ పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ సభ దృష్టికి తీసుకెళ్లారు. చైర్మన్‌గా తనకు సభ వేదిక పైకి ఆహ్వానించలేదన్నారు. ఎంపీడీఓ తీరుకు నిరసనగా సభ నుంచి సూర్యనారాయణతో పాటు పలువురు సర్పంచ్‌లు బయటకు వెళ్లారు.

సమీకృత ఆహారం తీసుకోవాలి

సరుబుజ్జిలి: గర్భిణులు, బాలింతలు సమీకృత ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ రొట్టవలస సెక్టార్ సూపర్‌వైజర్ ఎం.రత్నాంజలి తెలిపారు. పురుషోత్తపురం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న హోమ్‌టేక్ రేషన్ సరకులు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. మహిళాపోలీస్ బాలామణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

చెత్త సందప కేంద్రం పరిశీలన

సరుబుజ్జిలి: చెత్తనుంచి సంపాదతయారీ కేంద్రాన్ని గ్రామస్తులు సక్రమంగా వినియోగించేలా చూడాలని ఈఓపీఆర్డీ ఆనందబాబు సూచించారు. కొత్తకోటలో నిర్మించిన చెత్తసంపద కేంద్రాన్ని శనివారం పరిశీలించారు. గ్రామంలో సేకరించిన చెత్తను గ్రీన్‌అంబాసిడర్ల ద్వారా కేంద్రానికి తరలించేలా బాధ్యత తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఎంపీటీసీ సురవరపు సింహాచలం ఉన్నారు.

రామన్నపేటలో పొలంబడి

బూర్జ: మండలంలోని పాలవలస రైతు భరోసా కేంద్రం పరిధి రామన్నపేటలో వ్యవసాయ శాఖ రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ వెంకటరావు ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం శనివారం నిర్వహించారు. రైతులకు శిక్షణతోపాటు బృంద విన్యాసం, జిల్లేడు ఆకు కషాయం తయారీ విధానం, క్షేత్ర పరిశీలన నిర్వహించారు. వ్యవసాయశాఖ అధికారులు వి.రాజేశ్వరరావు, సూర్యకుమారి, ప్రకృతి వ్యవసాయ విభాగం డీపీఎం రేవతి, వీఏఏ హేమలత పాల్గొన్నారు.

మరింత బాధ్యతతో పనిచేయాలి

జలుమూరు: నూతనంగా విధుల్లో చేరనున్న ఆయాలు మరింత బాధ్యతతో పనిచేయాలని ఎంపీపీ వాన గోపి అన్నారు. కొమనాపల్లి, తిమడాం గ్రామాల్లో పౌష్టికాహారం వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ఆయాలుగా నియామకమైన పి.రోహిణి, కె.లీలావతికి నియామకపత్రాలు అందించారు. అక్కురాడ, మర్రివలస గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మథరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు వెలమల అసిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

230 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు

కొత్తూరు: వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని కడుము జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 230 మంది విద్యార్థులకు శనివారం ఆప్తాలమిక్ ఆఫీసర్ ఇప్పిలి జానకిరామయ్య కంటి పరీక్షలు నిర్వహించారు. 15 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరికి జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా కళ్లద్దాలు అందజేస్తామన్నారు. 52 మందికి సాధారణ కంటి జబ్బులు ఉన్నట్లు గుర్తించి ఉచితంగా మందులు అందజేసినట్లు ఇన్‌చార్జి హెచ్‌ఎం టి.సురేష్ తెలిపారు.

మట్టి వినాయకుడినే పూజిద్దాం



పొందూరు: మట్టి గణపతిలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



ఆమదాలవలస: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ



పోలాకి: బెలమర జంక్షన్‌లో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్న వాకర్స్ క్లబ్ ప్రతినిధులు

మట్టిగణపతి ప్రతిమలను పూజించి పర్యావరణ పరిరక్షించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మట్టి వినాయకుని ప్రతిమల తయారీపై శనివారం అవగాహన కల్పించారు. పలుచోట్ల మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. - సాక్షి నెట్‌వర్క్



సారవకోట: మట్టి వినాయక ప్రతిమలు అందజేస్తున్న అవలింగి విజయగణపతి ఆలయ కమిటీ సభ్యులు



హిరమండలం: మట్టివినాయక ప్రతిమలతో పూనిపేట ఎంపీపీ పాఠశాల విద్యార్థులు



పాతపట్నం: పాతపట్నం మార్కెట్‌లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న కళింగ వైశ్య సంఘం సభ్యులు



నరసన్నపేట: తయారు చేసిన మట్టి విగ్రహాలతో సత్యవరం స్కూల్ విద్యార్థులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత




పాతపట్నం: ఓజోన్ ఫార్ములా ఓ, త్రీ ఆకారంలో ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు

పాతపట్నం: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రభుత్వ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.రత్న కుమారి అన్నారు. శనివారం ఓజోన్ పరిరక్షణ దినం సందర్భంగా విద్యార్థులకు ఓజోన్ పొరపై అవగాహన కల్పించారు. ఓ, మూడు అక్షరం ఆకారంలో విద్యార్థులు కూర్చొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తూరు: మండలంలోని నివగాం, కడుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఓ జోన్ దినాన్ని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు సువ్వారి నిర్మల, గొర్లె తిరుమలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఓజోన్ పొర వల్ల కలిగే ప్రయోజనాలు, ఓ జోన్ పొర పాడవ్వడంతో ప్రజలకు కలిగే నష్టాలపై వివరించారు. వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీల్లో గెలిపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. నివగాం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓజోన్ పొర సాంకేతికమైన ఓ, త్రిని రూపొందించారు.

హిరమండలం: పర్యావరణ పరిరక్షణతోనే ఓజోన్‌కు రక్షణ ఉంటుందని జగన్నాథపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఎ.సురేష్ అన్నారు. ఓ జోన్ డేను ఘనంగా నిర్వహించారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

జగనన్న ఆరోగ్య సురక్ష వరం



బూర్జ: ఆరోగ్య తనిఖీలు నిర్వహిస్తున్న బూర్జ పీహెచ్‌సీ సిబ్బంది

బూర్జ: మండలంలోని డొంకల పర్త గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి వివిధ రకాల పరీక్షలు చేపట్టి తనిఖీలు నిర్వహించారు. బూర్జ పీహెచ్‌సీ సిబ్బంది శనివారం నిర్వహించిన కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ టి.తేజేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పల్లె ప్రజలకు ఒక వరం లాంటిది అన్నారు. ఎంఎల్‌హెచ్‌పీ టి.రాధిక, ఏఎన్‌ఎం కె.లక్ష్మి, ఆశాకార్యకర్తలు పాల్గన్నారు.

హిరమండలం: ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి మెరుగైన వైద్యసేవలను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్షకు శ్రీకారం చుట్టిందని ఎంఎల్‌ఓ సీహెచ్ రాజా అన్నారు. మండలంలోని పిండ్రువాడ గ్రామ సచివాలయంలో గ్రామ వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు శనివారం జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, సర్పంచ్ దండాసి, కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్.ఎన్.పేట: మండలంలోని తురకపేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను శనివారం నిర్వహించినట్లు తురకపేట ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ లక్ష్మీదీప్ తెలిపారు. ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబ సభ్యుల వివరాలు, ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా తెలుసుకున్నట్లు వివరించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత

నరసన్నపేట: స్థానిక కొత్తవీధికి చెందిన గొంటి అప్పన్న ఇటీ మృతి చెందారు. ఆయన భార్య గీతకు వైఎస్సార్ బీమా తక్షణ సహాయం రూ.10 వేలను సర్పంచ్ బూరల్లి శంకర్ శనివారం అందజేశారు. వార్డు సభ్యులు బీఎల్ శర్మ తదితరులు ఉన్నారు.

విద్యుత్‌శాఖ అనుమతి తప్పనిసరి

జలుమూరు: గణేష్ ఉత్సవాల నేపథ్యంలో మండపాలకు అమర్చే తాత్కాలిక విద్యుత్ కనెక్షన్‌కు విద్యుత్‌శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఏఈ వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. కనెక్షన్ కావాల్సిన వారు కమిటీ వారి ఆధార్, ఫోన్ నంబర్, దరఖాస్తుతో సహా కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. పోల్స్ నుంచి ఎవరైనా అక్రమంగా విద్యుత్ కనెక్షన్ తీస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

19న గృహ నిర్మాణశాఖపై సమీక్ష

సారవకోట: మండల కేంద్రంలో ఈ నెల 19న గృహ నిర్మాణ శాఖపై సమీక్ష నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ సమావేశం నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఆధ్వర్యంలో ఉంటుందన్నారు. గృహ నిర్మాణ శాఖ పీడీ, ఉన్నతాధికారులు హాజరవుతారన్నారు.